- నియోజకవర్గ ప్రజల రుణం తీర్చుకోలేనిది
- నాలుగు సార్లు అవకాశం కల్పించారు
- ఎన్నికల తర్వాత రాజకీయాలు మాట్లాడను
- అవసరమైతే ప్రజల పక్షాన పోరాడుతాం
- కరీంనగర్ ఎమ్మెల్యే గంగుల కమలాకర్

# ప్రజా తీర్పును గౌరవిస్తాం

కరీంనగర్, డిసెంబర్ 3 (నమస్తే తెలంగాణ) : న్యాయ నిర్ణేతలైన ప్రజలు ఇచ్చిన తీర్పును గౌరవిస్తామని కరీంనగర్ ఎమ్మెల్యే గంగుల కమలాకర్ స్పష్టం చేశారు. ఉత్కంఠ రేపిన కరీంనగర్ ఫలితాల అనంతరం ఆదివారం రాత్రి స్థానిక ఎస్ఆర్ఆర్ కళాశాలలోని కౌంటింగ్ కేంద్రంలో మీడియా పాయింట్ వద్ద ఆయన మాట్లాడారు. ఎమ్మెల్యేగా తనను నాలుగోసారి గెలిపించిన కరీంనగర్ నియోజకవర్గ ప్రజల రుణం తీర్చుకోలేనిదని అన్నారు. తాను చేసిన అభివృద్ధిని చెప్పి ఓట్లు అడిగానని, ఆ అభివృద్ధికే ప్రజలు పట్టం కట్టారని చెప్పారు. నియోజకవర్గంలో జరిగే అభివృద్ధిని కొనసాగించడమే తన లక్ష్యమని స్పష్టం చేశారు. తన విజయం కోసం నియోజకవర్గంలోని హిందువులు, ముస్లింలు, క్రిస్టియన్లు, సిక్కులు, దళితులు, బలహీన, తదితర అన్ని వర్గాల ప్రజలు కృషి చేశారని, నియోజకవర్గాన్ని తాను అభివృద్ధి చేశానని విశ్వసించి తనకు ఓట్లు వేశారని తెలిపారు. కరీంనగర్‌ను రాష్ట్రంలో రెండో నగరంగా అభివృద్ధి చేయాలనే తన లక్ష్యాన్ని పూర్తి చేస్తానని హామీ ఇచ్చారు. ఇన్నాళ్లూ అధికార పార్టీలో మంత్రిగా పనిచేసిన తాను ఇప్పుడు ఎమ్మెల్యేగా నియోజకవర్గ ప్రజలకు అండగా ఉంటానని అన్నారు. అభివృద్ధిని కొనసాగించేందుకు ప్రభుత్వాన్ని నిధులు ఇవ్వాలని కోరతామని, ఒక వేళ నిధులు ఇవ్వకుంటే ప్రశ్నిస్తామని, లేదంటే ప్రజల పక్షాన పోరాడుతామని స్పష్టం చేశారు. తమ నాయకుడు కేసీఆర్ తమకు తరుచూ చెబుతారని, ఓట్లు వేసిన ప్రజలను ఎప్పటికీ విస్మరించకూడదని, వారి రుణం తీర్చుకునేందుకు కృషి చేయాలని అంటారని, అదే స్ఫూర్తితో ఇప్పుడు ఎమ్మెల్యేగా ప్రజలకు సేవలు అందిస్తానని అన్నారు. తమ పార్టీ ఓడిపోయినా రాష్ట్రంలో వేరే పార్టీ అధికారంలోకి వచ్చినా ఎమ్మెల్యేగా తన నియోజకవర్గం ప్రశాంతంగా ఉండేలా చూస్తానని అన్నారు. ఈరోజు వరకు ఎన్నికల ప్రక్రియ ముగిసిందని, రేపటి నుంచి అభివృద్ధి ఒక్కటే తనకు కనిపిస్తుందని, రాజకీయాలు మాట్లాడబోనని అన్నారు. తనను రాజకీయాలు మాట్లాడేలా చూడవద్దని ఇతర పార్టీల నాయకులకు విజ్ఞప్తి చేశారు. ఎమ్మెల్యేగా ఈ నియోజకవర్గానికి నాలుగుసార్లు ప్రాతినిధ్యం వహించే అదృష్టాన్ని కలిగించిన ప్రతి ఒక్కరికీ ధన్యవాదాలు తెలిపారు. బీఆర్ఎస్ కార్యకర్తలు తన గెలుపు కోసం కసిగా పనిచేశారని, ప్రతి పార్టీ కార్యకర్తకు, నాయకులకు, ప్రజా ప్రతినిధులకు ఆయన కృతజ్ఞతలు తెలిపారు. ఎంఐఎం పార్టీ కార్యకర్తలు, నాయకులు కూడా తన గెలుపునకు సంపూర్ణంగా సహకరించారని వారికి ధన్యవాలు చెప్పారు. రేపటి నుంచి అధికారంలోకి వచ్చే పార్టీ ఈ ఎన్నికల్లో ప్రజలకు ఇచ్చిన హామీలను నిలబెట్టుకోవాలని, లేని పక్షంలో ప్రజల పక్షాన పోరాటం చేస్తానని అన్నారు. అభివృద్ధికి సహకరిస్తామని, ప్రజా వ్యతిరేక చర్యలు తీసుకుంటే పోరాటం చేస్తామని స్పష్టం చేశారు. ఆయన వెంట నగర మేయర్ వై సునీల్‌రావు, బీఆర్ఎస్ నగర అధ్యక్షుడు చల్ల హరిశంకర్‌తోపాటు ఎంఐఎం పార్టీ నాయకులు ఉన్నారు.


కరీంనగర్‌లో మాట్లాడుతున్న ఎమ్మెల్యే గంగుల కమలాకర్

# రెంటికీ చెడ్డ రేవడిలా 'ఈటల'

- రెండు చోట్లా పరాజయం

హుజూరాబాద్, డిసెంబర్ 3: బీజేపీ రాష్ట్ర ఎన్నికల కమిటీ చైర్మన్ ఈటల రాజేందర్ అతి విశ్వాసమే ఆయన కొంపముంచిందని రాజకీ య విశ్లేషకులు అభిప్రాయపడుతున్నారు. ఉప ఎన్నికలు కలుపుకొని ఏడుసార్లు గెలిచిన ఆయన,ఎనిమిదోసారి బొక్కా బోర్లా పడ్డారు. రెంటికి చెడ్డ రేవడిలా ఇటు హుజూరాబాద్, అటు గజ్వేల్‌లో రెం డు చోట్లా ఓడిపోయారు. 2004 నుంచి వరుసగా ఆరుసార్లు బీఆర్ఎస్ అభ్యర్థిగా గెలిచిన ఆయన, తిరుగులేని నేతగా ఎదిగారు. ఆ తర్వాత బీజేపీలో చేరి, 2019 ఉప ఎన్నికల్లో గెలిచారు. ఆ సమయంలో ఎక్కడికి వెళ్లి నా హుజూరాబాద్ నాకు కన్న తల్లిలాంటిదని, ఇక్కడి ప్రజల రుణం తీ ర్చుకోలేనిదని చెప్పారు. మీ కాలుకు ముళ్లు విరిగితే నా పంటితో తీస్తానని, ప్రతి ఇంటికీ కన్నకొడుకు ల్లా ఉండి కాపాడుకుంటానని రాజేందర్ చెప్పుకొచ్చారు. అలా సానుభూతితో గెలిచిన ఆయన, తా జా ఎన్నికల్లో రెండు చోట్ల నుంచి బీజేపీ అభ్యర్థిగా బరిలోకి దిగారు. హుజూరాబాద్ నుంచే కాకుండా గజ్వేల్ నుంచి కేసీఆర్‌పై పోటీ చేశారు. ఆయన పరిస్థితి రెంటికీ చెడ్డ రేవడే అయింది. అక్కడ గజ్వేల్ ఓడిపోగా, ఇక్కడ హుజూరాబాద్‌లోనూ పరాజయం పాలుకావాల్సి వచ్చింది.

# రౌండ్ రౌండ్‌కూ ఆధిక్యం


ఆలయంలో పూజలు చేస్తున్న సంజయ్, విద్యాసాగర్‌రావు

## కోరుట్లలో 10,305 మెజార్టీ

మెట్‌పల్లి, డిసెంబర్ 3: కోరుట్ల నియోజకవర్గ ఎమ్మెల్యేగా బీఆర్ఎస్ అభ్యర్థి డాక్టర్ సంజయ్ కల్వకుంట్ల సంజయ్ ఘన విజయం సాధించారు. ఆదివారం జిల్లా కేంద్రంలో జరిగిన ఓట్ల లెక్కింపును 14 టేబుళ్లు, 19 రౌండ్లలో లెక్కించారు. మొదటి నుంచి 19 రౌండ్లకు సంబంధించి 13వ రౌండ్ మినహా మిగతా రౌండ్లన్నింటిలోనూ డాక్టర్ సంజయ్‌కు ఆధిక్యం వచ్చింది. తన సమీప ప్రత్యర్థి, బీజేపీ అభ్యర్థి ధర్మపురి అర్వింద్‌పై 10,305 ఓట్ల మెజార్టీతో గెలుపొందారు. డాక్టర్ సంజయ్‌కు 72,115 ఓట్లతో విజేతగా నిలువగా ధర్మపురి అర్వింద్ 61,810తో రెండో స్థానంలో, కాంగ్రెస్ అభ్యర్థి జువ్వాడి నర్సింగరావు 39,647 ఓట్లతో మూడో స్థానంలో నిలిచారు. మొదటి రౌండ్‌లో బీఆర్ఎస్‌కు 3,612, బీజేపీకి 3,444, రెండో రౌండ్‌లో బీఆర్ఎస్‌కు 3,752, బీజేపీకి 2,724, మూడో రౌండ్‌లో బీఆర్ఎస్‌కు 3,675, బీజేపీకి 3,015, నాల్గో రౌండ్‌లో బీఆర్ఎస్‌కు 3,744, బీజేపీకి 2,429, ఐదో రౌండ్‌లో బీఆర్ఎస్‌కు 3,411, బీజేపీకి 2,463, ఆరో రౌండ్‌లో బీఆర్ఎస్‌కు 3,648, బీజేపీకి 2,272, ఏడో రౌండ్‌లో బీఆర్ఎస్‌కు 2,827, బీజేపీకి 2,097, ఎనిమిదో రౌండ్‌లో 3,267, బీజేపీకి 3,428, తొమ్మిదో రౌండ్‌లో బీఆర్ఎస్‌కు 3,980, బీజేపీకి 3,521, పదో రౌండ్‌లో బీఆర్ఎస్‌కు 4,167, బీజేపీకి 2,918, పదకొండో రౌండ్‌లో బీఆర్ఎస్‌కు 4,459, బీజేపీకి 5,051, పన్నెండో రౌండ్‌లో బీఆర్ఎస్‌కు 4,485, బీజేపీకి 3,815, పదమూడో రౌండ్‌లో బీఆర్ఎస్‌కు 3,833, బీజేపీకి 4,293, 14వ రౌండ్‌లో బీఆర్ఎస్‌కు 5,341, బీజేపీకి 2,677, 15వ రౌండ్‌లో బీఆర్ఎస్‌కు 4,769, బీజేపీకి 4,471, 16వ రౌండ్‌లో బీఆర్ఎస్‌కు 4,511, బీజేపీకి 4,896, 17వ రౌండ్‌లో బీఆర్ఎస్‌కు 3,300, బీజేపీకి 2,944, 18వ రౌండ్‌లో బీఆర్ఎస్‌కు 3,043, బీజేపీకి 2,783, 19 (చివరి) రౌండ్‌లో బీఆర్ఎస్‌కు 1,922, బీజేపీకి 1,851 ఓట్లు పోలైనవి. 13వ రౌండ్‌లో మినహా మిగతా ఏ రౌండ్‌లోనూ బీజేపీ, కాంగ్రెస్ అభ్యర్థుల ప్రభావం ఏ మాత్రం కనిపించలేదు.

ఆలయాల్లో డాక్టర్ సంజయ్ పూజలు

మారుతీనగర్, డిసెంబర్ 03: శాసన సభ ఎన్నికల్లో కోరుట్ల నియోజకవర్గ ఎమ్మెల్యేగా డాక్టర్ సంజయ్ కల్వకుంట్ల గెలుపొందారు. ఆదివారం వెలువడిన అసెంబ్లీ ఫలితాల్లో జిల్లా కేంద్రంలో కలెక్టర్ చేతుల మీదుగా సంజయ్ గెలుపు పత్రాలను స్వీకరించి మెట్‌పల్లి పట్టణంలోని పంచముఖ అయ్యప్ప ఆలయంలో ఆయన తండ్రి, మాజీ ఎమ్మెల్యే కల్వకుంట్ల విద్యాసాగర్‌రావుతో కలిసి స్వామివారిని దర్శించుకొని ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం ఆలయ కమిటీ సభ్యులతో పాటు వివిధ సంఘాల నాయకులు వారిని శాలువా, పూలమాలతో సత్కరించి స్వీట్లు తినిపించి శుభాకాంక్షలు తెలిపారు. కార్యకర్తలు, బీఆర్ఎస్ శ్రేణులు డాక్టర్ సంజయ్‌కు ఘన స్వాగతం పలికి ప్రత్యేక శుభాకాంక్షలు తెలిపారు. తన గెలుపునకు కృషి చేసిన ప్రజాప్రతినిధులు, బీఆర్ఎస్ శ్రేణులు ఆయన ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఆయా కార్యక్రమాల్లో వివిధ కుల సంఘాల సభ్యులు, బీఆర్ఎస్ శ్రేణులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ సంబురాల్లో అపశ్రుతి

మంథని రూరల్, నవంబర్ 3: పెద్దపల్లి జిల్లా మంథని రూరల్ మండలం గుంజపడుగులో కాంగ్రెస్ విజయోత్సవ సంబురాల్లో ఆదివారం ఆపశృతి చోటు చేసుకున్నది. మంథని ఎమ్మెల్యేగా దుద్దిళ్ల శ్రీధర్‌బాబు విజయం సాధించడంతో కాంగ్రెస్ శ్రేణులు గ్రామంలో చౌరస్తా వద్ద నేతాజీ విగ్రహం చుట్టూ ట్రాక్టర్లతో చక్కర్లు కొడుతున్న సమయంలో ఆదుపు తప్పి గుర్రం సతీశ్(35) అనే యువకుడు నడుపుతున్న ట్రాక్టర్ బోల్తా పడింది. ఈ ప్రమాదంలో సతీశ్‌కు తీవ్ర గాయాలయ్యాయి. అతన్ని చికిత్స కోసం కరీంనగర్‌కు తరలించగా పరిస్థితి విషమంగా ఉన్నట్లు తెలిసింది.

# పెద్దపల్లి జిల్లాలో కాంగ్రెస్ గెలుపు

పెద్దపల్లి, డిసెంబర్ 3 (నమస్తే తెలంగాణ)/ గోదావరిఖని: పెద్దపల్లి జిల్లాలోని మూడు శాసన సభ నియోజకవర్గాల్లో కాంగ్రెస్ అభ్యర్థులు విజ యం సాధించారు. మంథని జేఎన్టీయూ కాలేజీ లో జరిగిన ఓట్ల లెక్కింపులో మంథని, పెద్దపల్లి, రామగుండం మూడు నియోజకవర్గాల్లో కాంగ్రెస్ అభ్యర్థులు దుద్దిళ్ల శ్రీధర్‌బాబు, చింతకుంట విజయరమణారావు, రాజ్‌ఠాకూర్‌మక్కాన్‌సింగ్ విజయం సాధించారు. మంథని నియోజకవర్గంలో 288పోలింగ్ కేంద్రాలుగా ఎన్నికలను నిర్వహించగా 14టేబుళ్ల కు ఒక రౌండ్ చొప్పున 21రౌండ్లల్లో ఓట్ల లెక్కిం పు చేపట్టారు. మంథని నియోజకవర్గంలో 2,36, 442 మంది ఓటర్లు ఉండగా 196639ఓట్లు పోలయ్యాయి. ఇందులో 1004పోస్టల్ బ్యాలెట్లు ఉంగా ఇందులో కాంగ్రెస్ అభ్యర్థి శ్రీధర్‌బాబుకు 579ఓట్లు, బీఆర్ఎస్ అభ్యర్థి పుట్ట మధూకర్‌కు 267ఓట్లు, ఇతర అభ్యర్థులకు 158పోలయ్యా యి. ఇక 21రౌండ్లల్లో కాంగ్రెస్ అభ్యర్థి శ్రీధర్‌బాబుకు 103822, బీఆర్ఎస్ అభ్యర్థి పుట్ట మధూకర్‌కు 72442ఓట్లు, బీఎస్పీ అభ్యర్థి చల్లా నారాయణరెడ్డికి 2987బీజేపీ అభ్యర్థి చంద్రుపట్ల సునీల్‌రెడ్డికి 5779పోలయ్యాయి. పెద్దపల్లి నియోజకవర్గంలో మొత్తంగా కాంగ్రెస్ అభ్యర్థికి 118888 ఓట్లు, బీఆర్ఎస్ అభ్యర్థి దాసరి మనోహర్‌రెడ్డికి 63780 ఓట్లు, బీజేపీ అభ్యర్థి దుగ్యాల ప్రదీప్‌కుమార్‌కు 6312 ఓట్లు, బీఎస్పీ అభ్యర్థి దాసరి ఉషకు 10315 ఓట్లు లభించాయి. దీంతో విజయరమణారావు బీఆర్ఎస్ అభ్యర్థి దాసరి మనోహర్‌రెడ్డిపై 55, 108 ఓట్ల ఆధిక్యంతో విజయం సాధించారు. రామగుండంలో 2,21,019 ఓటర్లుండగా 259 పోలింగ్ కేంద్రాల్లో 151416ఓట్లు పోలయ్యాయి. 1362 పోస్టల్ బ్యాలెట్లు పోల్‌కాగా ఇందులో కాంగ్రెస్ అభ్యర్థి మక్కాన్ సింగ్ రాజ్‌ఠాకూర్‌కు 623, బీఆర్ఎస్ అభ్యర్థి కోరుకంటి చందర్‌కు 290ఓట్లు, ఇతరులకు 449 ఓట్లు పోలయ్యాయి. మొత్తంగా కాంగ్రెస్ అభ్యర్థికి 92227 ఓట్లు, బీఆర్ఎస్ అభ్యర్థి చందర్‌కు 35 433ఓట్లు లభించగా బీజేపీ అభ్యర్థి కందుల సంధ్యారాణికి 12966ఓట్లు, బీఎస్పీ అభ్యర్థి నరేశ్‌కు 853, స్వతంత్ర్య అభ్యర్థి సోమారపు సత్యనారాయణకు 4048 ఓట్లులభించాయి. బీఆర్ఎస్ అభ్యర్థి చందర్‌పై కాంగ్రెస్ అభ్యర్థి మక్కా న్ సింగ్ 56794ఓట్ల మెజార్టీతో విజయం సాధించారు.

నమస్తే తెలంగాణ CLASSIFIED

WANTED

jobs Apply Now!

★త్రివేణి హోంకేర్ హైదరాబాద్ నందు వృద్ధులను, పేషెంట్స్‌ను చూసుకొనుటకు వర్కర్స్, నర్సులు కావలెను. ఉచిత వసతి, భోజనం. జీతం: 18K. Ph: 9160900024 / 9640400073.
NT-314353-All

★రామకృష్ణ గ్రూప్ (AP, న్యూఢిల్లీ No.1) శ్రీమంతుల ఇండ్లలో వృద్ధుల/పేషెంట్ల సేవకు ఇంటి/వంట పని, బేబీకేర్ కొరకు M/F వర్కర్లు 12/24 గంటల డ్యూటీ కొరకు కావలెను. ఏజెంట్లకు 5 వేలు కమీషన్. వృద్ధుల/పేషెంట్ల సేవకు వర్కర్లను 24x7 మీ ఇంటి పంపగలము. 9281452762, 9515108830.
NT-314461

గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధము లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

Classified Ads

మీకు కావలసిన సమాచారం కొరకు సులభమైన మార్గం.. మన

నమస్తే తెలంగాణ

క్లాసిఫైడ్స్‌లో ప్రకటన ఇవ్వడం

4 లైన్ల ప్రకటన కేవలం 200/- మాత్రమే

ప్రతి ఎక్స్‌ట్రా లైన్‌కి 50/- మాత్రమే

3+1 స్కీం కలదు

ప్రకటనల విభాగం...

GST 5% వర్తించును

Cell: 91827 77571
91827 77194